విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే రాజయ్య

అవకాశవాది కడియం శ్రీహరి

- దమ్ముంటే ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి పోటీ చేయాలి
- బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి సుధీర్‌కుమార్‌ను గెలిపించాలి
- మాజీ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య

రఘునాథపల్లి, మే 9: బీఆర్ఎస్ కార్యకర్తల కష్టార్జితంతో కారు గుర్తుపై పోటీచేసి ఎమ్మెల్యేగా గెలిచిన కడియం శ్రీహరి అధికార దాహంతో కాంగ్రెస్ పార్టీలో చేరారని మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ తాటికొండ రాజయ్య విమర్శించారు. దమ్ము, ధైర్యం ఉంటే ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి మళ్లీ పోటీ చేయాలని సవాల్ విసిరారు. గురువారం బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి డాక్టర్ సుధీర్‌కుమార్ గెలుపు కోరుతూ మండలంలోని కుర్చపల్లి, గోవర్ధనగిరి, కంచనపల్లి, గబ్బెట, కోడూరు, భాంజీపేట్, శ్రీమన్నారాయణపురం, నిడిగొండ, ఇంబ్రహీంపూర్, మాధారం, ఖిలాషాపురం, జాఫర్‌గూడెం, మంగళిబండతండా, అశ్వారావుపల్లి, రఘునాథపల్లి గ్రామాల్లో ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. అనంతరం బీఆర్ఎస్ జిల్లా కార్యాయలంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో రాజయ్య మాట్లాడారు. మూడు దశాబ్దాలుగా మాదిగ సామాజిక వర్గాన్ని కడియం శ్రీహరి అణిచివేస్తున్నారని విమర్శించారు. బీఆర్ఎస్‌లో చేరి అనేక పదవులు అనుభవించి ఇప్పుడు తన కూతురు కోసం కాంగ్రెస్‌లో చేరి ఎంపీ టికెట్ తెచ్చుకున్నారన్నారు. కాంగ్రెస్‌లో ఎంతోమంది సీనియర్ నాయకులున్నా వారిని కాదని పైరవీలతో టికెట్ తెచ్చుకోవడంతో పాటు రూ.100 కోట్లకు అమ్ముడుపోయిన వ్యక్తి కడియం శ్రీహరి అని ఎద్దేవా చేశారు. కడియం కావ్య సైతం తండ్రి బాటలో నడుస్తూ దళితులను మోసం చేస్తున్నారని, శ్రీహరి గ్రామాల్లోకి వస్తే ప్రజలు నిలదీయాలని కోరారు. తొలుత కోడూరులో ఇటీవల పిడుగుపాటుకు గురై మృతి చెందిన దాసరి అజయ్ కుటుంబాన్ని రాజయ్య పరామర్శించి రూ.5వేల ఆర్థిక సాయం అందజేశారు. సమావేశాల్లో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు వారాల రమేశ్‌యాదవ్, జనగామ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ముసిపట్ల విజయ్, మాజీ ఎంపీపీ ఎర్రోళ్ల కుమార్‌గౌడ్, మహిళ మండల మాజీ అధ్యక్షురాలు మడ్డపల్లి సునీతా రాజు, నూనెముంతల యాకస్వామి, దుబ్బాక హరీశ్‌గౌడ్, నాయకులు ఎం మురళి, డీ రమాదేవి, ఎం సాంబ, టీ మమత, టీ రమ్య, బాబురావు, ఆయా గ్రామాల తాజా మాజీ సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, మహిళలు, బీఆర్ఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

అప్పిరెడ్డిపల్లిలో ఉపాధి కూలీలను ఓటు అభ్యర్థిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

ఇంటింటా ప్రచారంలో గులాబీ శ్రేణులు

దేవరుప్పుల, మే 9: పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి విజయాన్ని కాంక్షిస్తూ గులాబీ శ్రేణులు గ్రామాల్లో విస్తృత ప్రచారం చేపట్టాయి. మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు ఆదేశాల మేరకు బూత్‌ల వారీగా కమిటీలు ఏర్పాటు చేసుకొని ఇంటింటికీ వెళ్లి కేసీఆర్ అమలు చేసిన సంక్షేమ పథకాలు, కాంగ్రెస్ ప్రభుత్వం వైఫల్యాలు, అమలు కాని రేవంత్‌రెడ్డి హామీలను ప్రజలకు వివరిస్తూ, కారు గుర్తుకు ఓటేయాలని అభ్యర్థించారు. గురువారం మండల వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో ప్రచారం చేశారు. ఉపాధి హామీ కూలీలు పనులు చేస్తున్న ప్రాంతాలకు వెళ్లి ఓటు వేయాలని కోరారు.

'దోస్త్' హెల్ప్‌లైన్ సెంటర్ ప్రారంభం

జనగామ చౌరస్తా, మే 9: జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఏబీవీ డిగ్రీ కళాశాలలో బీఎస్సీ, బీఏ, బీకామ్ వంటి కోర్సుల్లో ప్రవేశం కల్పించడానికి 'డిగ్రీ ఆన్‌లైన్ సర్వీసెస్ తెలంగాణ' (దోస్త్) హెల్ప్‌లైన్ సెంటర్‌ను ప్రారంభించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ ఏ నర్సయ్య గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. డిగ్రీలో ప్రవేశం పొందే విద్యార్థులకు ఎదురయ్యే సందేహాలను నివృత్తి చేసుకోవడానికి కళాశాల దోస్త్ కోఆర్డినేటర్ ఏ రవీంద్రనాయక్, టెక్నికల్ అసిస్టెంట్ టీ కరుణాకర్‌ను సెల్ నంబర్ 97010 46411, 99124 370 32లో సంప్రదించాలని సూచించారు.

కరువు తెచ్చిన కాంగ్రెస్‌ను తరిమికొట్టాలి

- ఇచ్చిన హామీలను అమలు చేయని పార్టీకి బుద్ధి చెప్పాలి
- ఐదు నెలల్లోనే పాలన ఆగమాగం
- బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి క్యామ మల్లేశంను గెలిపించాలి
- ఎన్నికల ప్రచారంలో జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి

పెంబర్తిలో ఓట్లు అభ్యర్థిస్తున్న ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి

జనగామ రూరల్, మే 9: ఎన్నికల సమయంలో ప్రజలకు అనేక హామీలిచ్చి అమలు చేయని కాంగ్రెస్ పార్టీకి ప్రజలు తగిన రీతిలో బుద్ధి చెప్పాలని జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి అన్నారు. గురువారం మండలంలోని పెంబర్తి, ఎల్లంల, సిద్దెంకి, పెద్దరాంచర్ల, ఓబుల్ కేశ్వాపూర్, పెద్దపహాడ్, గోపరాజుపల్లి, పసరమడ్ల, శామీర్‌పేట గ్రామాల్లో భువనగిరి ఎంపీ అభ్యర్థి క్యామ మల్లేశం గెలుపునకు మద్దతుగా నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో ఎంపీపీ మేకల కళింగరాజు, వ్యవసాయ మార్కెట్ మాజీ చైర్మన్లు బాల్దె సిద్దిలింగం, గాడిపల్లి ప్రేమలతారెడ్డితో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహిళలు మంగళహారతులు, డప్పుచప్పుళ్లతో స్వాగతం పలికారు. పటాకులు కాల్చి బీఆర్ఎస్ శ్రేణులు భారీ ర్యాలీ నిర్వహించాయి. ఇంటింటికీ వెళ్లి ఓట్లు అభ్యర్థించారు. పెంబర్తిలో పల్లా ఆప్యాయంగా పలుకరించి ఓటు వేయాలని అభ్యర్థించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. మాయ మాటలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ మోసాలు నాలుగు నెలల్లోనే బయటపడ్డాయన్నారు. పార్లమెంట్ ఎన్నికల ముసుగులో మరోమారు మోసం చేసేందుకు వస్తున్న కాంగ్రెస్ నాయకులకు ప్రజలు బుద్ధి చెప్పాలన్నారు. రైతుబంధు ఇవ్వలేదని, ఎకరానికి రూ.15వేలు ఎక్కడికి పోయాయని ప్రశ్నించారు. వడ్లకు క్వింటాకు రూ. 500 బోనస్, మహిళలకు రూ.2500, వృద్ధులకు రూ.4వేల పింఛన్, కల్యాణలక్ష్మి, లబ్ధిదారులకు తులం బంగారం, నిరుద్యోగులకు రూ.4వేల భృతి ఇస్తామని చెప్పి నేటికీ నెరవేర్చలేదని పేర్కొన్నారు. బీఆర్ఎస్ హయాంలో చెరువులు నిండు కుండలా నీటితో కళకళలాడేవని, నేడు ప్రతి చెరువూ ఎండిపోయిందన్నారు. కేసీఆర్ ప్రభుత్వంలో ఒక్క నిమిషం కూడా పోని కరెంట్ ఇప్పుడు ఎప్పుడు వస్తుందో తెలువని పరిస్థితి ఉందని, ఈవిషయాన్ని ప్రజలు గమనించాలన్నారు. ఇప్పటికైనా కారు గుర్తుకు ఓటు వేసి ప్రజల పక్షన పోరాటం చేసే క్యామ మల్లేశంను అధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు బైరగోని యాదగిరిగౌడ్, రైతుబంధు సమితి మండల కోఆర్డినేటర్ బురెడ్డి ప్రమోద్‌రెడ్డి, ఎంపీటీసీ మూల రవిగౌడ్, మాజీ సర్పంచులు, ఎంపీటీలు, పార్టీ మండల నాయకులు, గ్రామాల అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

డిప్లామా కోర్సులో ప్రవేశానికి దరఖాస్తుల ఆహ్వానం

జనగామ చౌరస్తా, మే 9: హ్యాండ్లూమ్ అండ్ టెక్స్‌టైల్ టెక్నాలజీ (డీహెచ్‌టీటీ) మూడేళ్ల డిప్లామా కోర్సులో ప్రవేశం కల్పించడానికి జిల్లాలో పదో తరగతి ఉత్తీర్ణులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు చేనేత, జౌళి శాఖ జనగామ జిల్లా సహాయ సంచాలకులు పీ చౌడేశ్వరి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆంధ్రప్రదేశ్‌లోని వెంకటగిరి ప్రగడ కోటయ్య మెమోరియల్ ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హ్యాండ్లూమ్ టెక్నాలజీ కళాశాలలో 53 సీట్లు, తమిళనాడు సేలంలో 12 సీట్లు, కర్ణాటక గడగ్‌లో 4 సీట్లు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ఆసక్తి గల అభ్యర్థులు మరిన్ని వివరాల కోసం సెల్ నంబర్ 93999 36872లో సంప్రదించాలని సూచించారు.

ఇంటర్‌లో ప్రవేశానికి..

జనగామ చౌరస్తా, మే 9: జిల్లాలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం (కేజీబీవీ)లో ఇంటర్మీడియట్ ఫస్టియర్ బైపీసీ, ఎంపీసీ, సీఈసీ, ఎంపీహెచ్‌డబ్ల్యూ కోర్సుల్లో ప్రవేశం కల్పించడానికి అర్హులైన బాలికల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా విద్యాశాఖ అధికారి కే రాము, కేజీబీవీ జిల్లా కోర్డినేటర్ గౌసియా బేగం గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. అకాడమిక్ విద్యతో పాటు బాలికల సమగ్రాభివృద్ధికి కంప్యూటర్ విద్య, ఎప్‌సెట్ కోచింగ్, ఒకేషనల్ విద్య, కమ్యూనికేషన్ స్కిల్స్, కరాటే వంటి వివిధ కార్యక్రమాలు అమలు చేస్తున్నట్లు తెలిపారు.. ఇంటర్ కోర్సుల్లోని ప్రతి గ్రూపులో 40 సీట్లు మాత్రమే అందుబాటులో ఉంటాయన్నారు. 6వ తరగతిలో ప్రవేశానికి పరిమితమైన సంఖ్యలో మాత్రమే సీట్లు ఖాళీ ఉన్నట్లు పేర్కొన్నారు.

బీఆర్ఎస్‌తోనే రాష్ట్ర ప్రజలకు న్యాయం

ఉపాధి కూలీలను ఓటు అభ్యర్థిస్తున్న రమణారెడ్డి, నాయకులు

- క్యామ మల్లేశం గెలుపునకు పాటుపడుదాం..
- రైతుబంధు సమితి జిల్లా మాజీ అధ్యక్షుడు రమణారెడ్డి

బచ్చన్నపేట, మే 9: అబద్ధాలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ తెలంగాణ ప్రజలకు చేసిందేమీ లేదని, బీఆర్ఎస్‌తోనే రాష్ట్ర ప్రజలకు న్యాయం జరుగుతుందని, పార్లమెంట్ ఎన్నికల్లో పార్టీ అభ్యర్థి క్యామ మల్లేశం గెలుపునకు పాటుపడుదామని రైతుబంధు సమితి జిల్లా మాజీ అధ్యక్షుడు ఇర్రి రమణారెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రంతో పాటు పలు గ్రామాల్లో పార్టీ ఎంపీ అభ్యర్థి మల్లేశం విజయం కోరుతూ ఇంటింటా ప్రచారం నిర్వహించి మాట్లాడారు. తెలంగాణ అస్తిత్వం ఉన్న పార్టీ అని, సొంత నిర్ణయాలు తీసుకునే అధికారం కేవలం బీఆర్ఎస్‌కే ఉంటుందన్నారు. కాంగ్రెస్ పార్టీ అయితే ప్రతి పనికి ఢిల్లీకి వెళ్లి సోనియాగాంధీ, రాహుల్‌గాంధీ అనుమతి తీసుకోవాల్సి ఉంటుందన్నారు. 'మన రాష్ట్రం.. మన పార్టీ' లక్ష్యంతో ప్రతి కార్యకర్త పని చేసి కారు గుర్తుకు ఓటేసి క్యామ మల్లేశంను గెలిపించాలని కోరారు. అనంతరం ఉపాధి కూలీలకు అవగాహన కల్పించారు. ఇటికాలపల్లి, ఆలీంపూర్, కేశిరెడ్డిపల్లి, బసిరెడ్డిపల్లి, చిన్నరామన్‌చర్ల, కొడవటూరు, బచ్చన్నపేట గ్రామాల్లో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు చెంద్రారెడ్డి, ఎంపీటీసీల పోరం మండల అధ్యక్షుడు దూడల కనుకయ్యగౌడ్, పీఏసీఎస్ చైర్మన్ పూర్ణచందర్, కేబీఆర్ ఫౌండేషన్ చైర్మన్ కొండి వెంకట్‌రెడ్డి, నాయకులు నరేందర్, ఆంజనేయులు, షబ్బీర్, మల్లారెడ్డి, వినోద్, కరుణాకర్‌రెడ్డి, కవ్వం కరుణాకర్‌రెడ్డి, పడిగెల కరుణాకర్‌రెడ్డి, కనుకయ్య, కాశీపతి, ప్రతాపరెడ్డి, దాసారం శ్రీనివాస్, దండ్యాల కరుణాకర్‌రెడ్డి, నర్సింహులు, బాలయ్య, షరీఫ్, గోవర్ధన్‌రెడ్డి, కైసర్, వినయ్, కరుణాకర్, కనుకయ్య, రాజనర్సు, శ్రీపాల్‌రెడ్డి, ఉపేందర్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, శ్రీనివాస్, అశోక్, జావిద్, దస్తగిరి, శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.

ఎమ్మెల్యే కడియం శ్రీహరి

బీజేపీకి ఓటు అడిగే హక్కు లేదు

ఇప్పగూడెంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే శ్రీహరి

స్టేషన్ ఘన్‌పూర్, మే 9: అదానీ, అంబానీ వంటి కుబేరుల కోసం పనిచేసే కేంద్రంలోని బీజేపీకి పేద ప్రజలను ఓట్లు అడిగే హక్కు లేదని స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. గురువారం మండలంలోని ఇప్పగూడెంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి సింగపురం ఇందిరాతో కలిసి కార్నర్ మీటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీహరి మాట్లాడుతూ.. మోదీ పదేళ్ల పాలనలో దేశ సంపదను కార్పొరేట్ సంస్థలకు దోచిపెట్టారన్నారు. విభజన చట్టంలో ఉమ్మడి వరంగల్ జిల్లాకు ఇచ్చిన హామీల్లో ఏ ఒక్కటీ నెరవేర్చలేదన్నారు. తెలంగాణకు, పేదల అభివృద్ధి, సంక్షేమం కోసం కృషి చేయని మోదీకి ఇక్కడి ప్రజలను ఓటు అడిగే నైతిక హక్కు లేదన్నారు. కులాలు, మతాల మధ్య చిచ్చుపెడుతూ దేశంలో విద్వేషాలు రెచ్చగొట్టే బీజేపీని పార్లమెంట్ ఎన్నికల్లో బొందపెట్టాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో జూలుకుంట్ల శిరీష్‌రెడ్డి, మునిగల రమేశ్, యాకయ్య, బెలిదె వెంకన్న, జీ రాజు, అరుణ్‌లాల్, మందరాజు పాల్గొన్నారు.

నేడు బచ్చన్నపేటలో బీఆర్ఎస్ కార్నర్ మీటింగ్

బచ్చన్నపేట, మే 9: మండల కేంద్రంలో శుక్రవారం బీఆర్ఎస్ కార్నర్ మీటింగ్ నిర్వహించనున్నట్లు ఆ పార్టీ మండల అధ్యక్షుడు చెంద్రారెడ్డి తెలిపారు. గురువారం ఆయన బచ్చన్నపేటలో మాట్లాడుతూ.. ఎంపీ ఎన్నికల ప్రచారంలో భాగంగా జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని గోపాల్‌నగర్ నుంచి బచ్చన్నపేట ప్రధాన చౌరస్తా వరకు భారీ ర్యాలీతో పాటు చౌరస్తాలో సాయంత్రం 5 గంటలకు సమావేశం ఉంటుందన్నారు. సభకు ఎంపీ అభ్యర్థి క్యామ మల్లేశంతో పాటు జిల్లా, రాష్ట్ర నాయకులు పాల్గొంటారని వెల్లడించారు. సమావేశానికి మండలంలోని 26 గ్రామాల నుంచి సుమారు 5 వేల కార్యకర్తలు, ముఖ్య నేతలు, నాయకులు హాజరవుతారని, పెద్ద ఎత్తున కార్యకర్తలు, నాయకులు తరలి రావాలని పిలుపునిచ్చారు.

నేడు కుట్టుశిక్షణ మహిళలకు సర్టిఫికెట్ల పంపిణీ

పాల్గొననున్న ఎమ్మెల్సీ శ్రీనివాస్‌రెడ్డి

లింగాలఘనపురం, మే 9: కుట్టుశిక్షణ పూర్తి చేసుకున్న మహిళలకు ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డి శుక్రవారం సర్టిఫికెట్లను అందించనున్నట్లు బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బస్వగాని శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. గురువారం ఆయన మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడారు. పోచంపల్లి ఫౌండేషన్ ఆధ్వర్యంలో మండలంలోని వెయ్యి మంది మహిళలకు కుట్టు శిక్షణ ఇచ్చినట్లు తెలిపారు. వారికి యశ్వంతాపూర్‌లోని బీఆర్ఎస్ జిల్లా కార్యాలయంలో ఎమ్మెల్సీ చేతులమీదుగా సర్టిఫికెట్లను అందిస్తారని, కార్యక్రమంలో స్టేషన్‌ఘన్‌పూర్ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య పాల్గొంటారన్నారు. మండలంలోని బీఆర్ఎస్ శ్రేణులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

ఐఎఫ్ఎస్ ఫలితాల్లో భరత్‌కుమార్‌కు ఆలిండియా 135 ర్యాంకు

భరత్‌కుమార్

జనగామ చౌరస్తా, మే 9: యూపీఎస్సీ ఇండియన్ ఫారెస్ట్ సర్వీస్ (ఐఎఫ్ఎస్)- 2024 ప్రకటించిన ఫలితాల్లో జనగామ జిల్లా కేంద్రానికి చెందిన బానోత్ భరత్‌కుమార్ ఆలిండియా 135వ ర్యాంకు సాధించాడు. ఐఐటీ మద్రాస్‌లో ఇంజినీరింగ్ డ్యూయల్ డిగ్రీని 2015లో పూర్తి చేశాడు. ప్రస్తుతం బెంగళూరు ఎంప్లాయ్ ప్రావిడెంట్ ఫండ్ (ఈపీఎఫ్) కార్యాలయంలో అకౌంట్స్ ఆఫీసర్‌గా 2021 నుంచి పనిచేస్తున్నాడు. భరత్‌కుమార్ తండ్రి దసురు దేవరుప్పుల మండలంలోని అప్పిరెడ్డిపల్లి యూపీఎస్‌లో స్కూల్ అసిస్టెంట్ (సోషల్ స్టడీస్)గా విధులు నిర్వర్తిస్తుండగా, తల్లి అనసూర్య బాయి గృహిణి. భరత్ కుమార్‌కు అక్కతో పాటు తమ్ముడు ఉన్నాడు. ప్రాథమిక విద్యాభ్యాసం జనగామ శ్రీఅరబిందో హైస్కూల్‌లో, ఇంటర్మీడియట్ శ్రీచైతన్య జూనియర్ కళాశాల అమీన్‌పూర్ బ్రాంచ్‌లో చదివినట్లు తల్లిదండ్రులు పేర్కొన్నారు. యూపీఎస్సీ ఐఎఫ్ఎస్ పోటీ పరీక్షలకు ఎలాంటి కోచింగ్ లేకుండానే సొంతంగా ప్రిపేరై ఆలిండియాలో 135వ ర్యాంకు సాధించాడని, ఉన్నత స్థాయి ఉద్యోగం సాధించడం తమకు గర్వకారణంగా ఉందని భరత్‌కుమార్ తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు.

కుంట మత్తడి ధ్వంసం

జనగామరూరల్, మే 9: మండల పరిధి పెంబర్తి గ్రామంలోని కంబాల కుంట మత్తడిని గుర్తు తెలియని వ్యక్తులు గురువారం ధ్వంసం చేశారు. గ్రామానికి చెందిన తాగునీటి బోరు బావులకు ఇబ్బందులు లేకుండా మత్స్యకారుల ఉపాధికి ఉపయోగపడే కుంటను గుర్తు తెలియని వ్యక్తులు ధ్వంసం చేయడం దారుణమని గ్రామస్తులు అంటున్నారు. అధికారులకు ఫిర్యాదు చేశామని, వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు.

'వాస్విక్' ఆధ్వర్యంలో చలివేంద్రం ప్రారంభం

బచ్చన్నపేట, మే 9: సమాజంలో ప్రజలకు సేవ చేయడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని వాస్విక్ ఫౌండేషన్ సభ్యులు ఆముదాల భూపాల్‌రెడ్డి, నూకల నర్సిరెడ్డి, రమేశ్‌రెడ్డి అన్నారు. గురువారం ఫౌండేషన్ ఆధ్వర్యంలో బస్టాండ్ సమీపంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని వారు ప్రారంభించారు. ఫౌండేషన్ చైర్మన్ నిడిగొండ నరేశ్‌కుమార్, వైస్‌చైర్మన్ నూకల భాస్కర్‌రెడ్డి సహకారంతో చలివేంద్రం ఏర్పాటు చేశామని, నిత్యం ప్రయాణించే వారికి ఎంతో దోహదపడుతుందన్నారు. ఫౌండేషన్ ఆధ్వర్యంలో రాబోయే రోజుల్లో మరిన్ని కార్యక్రమాలు చేపడుతామన్నారు. గుర్రాల అనిల్‌రెడ్డి, గణేశ్, లోకేశ్ పాల్గొన్నారు.

చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఫౌండేషన్ ప్రతినిధులు భూపాల్‌రెడ్డి, నర్సిరెడ్డి

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

CHANGE OF NAME
I, the undersigned MEGHANI AMINMOHAMMED BADRUDINBHAI (New name) previously called MEGHANI AMINMOHMAD BADRUDDIN (Old name). S/o MEGHANI BADRUDDIN CHATURBHAI R/o., H.no: 8-10-64/1, Masoom Ali Street, Opp: Dr Bachu Muralikrishna Hospital, Girmajipet, Warangal, District -506002, TELANGANA solemnly declare. NTW-17042

CHANGE OF NAME
I, the undersigned MOHAMMAD RABBANI (New Name), S/o. Mohammed Abdul Nabi previously called MOHAMMED RABBANI (Old Name) H.No. 3-4-248/4, New Raipura, Hanamkonda, Hanumakonda Dist., Telangana State- 506 001, INDIA,and solemnly declare. NTW-17041

CHANGE OF NAME
I, the undersigned SHAIK FAREETH (New name) previously called SHEIK FAREETH (Old name) S/o. MOHAMMAD YOUSUF R/o., H.No. 19-10-299/1A, Shambhunipet, Khila Warangal, Warangal Dist - 506 005, Telangana, India and solemnly declare. NTW-000

CHANGE OF NAME
I, GUGULOTH SAHASRA (Old Name), D/o. GUGULOTH BABULAL R/o. Kothapeta (Vi), Bayyaram Mdl, Mahabubabad Dist.-507211. Have changed my name as GUGULOTH VEDANSHIKA (New Name) D/o GUGULOTH BABULAL. NTW-5696

CHANGE OF NAME
I, GUGULOTH SRITHIKA (Old Name), D/o. GUGULOTH BABULAL R/o. Kothapeta (Vi), Bayyaram Mdl, Mahabubabad Dist.-507211. Have changed my name as GUGULOTH ANVIKA (New Name) D/o GUGULOTH BABULAL. NTW-5696

అతి తక్కువ ఖర్చు అత్యధిక ప్రచారం

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే
ప్రకటనల విభాగం : 9182777552
HANAMKONDA 9182777563 9182777618
WARANAGAL 9182777556 9182777557
JAYASHANKAR BHUPALPALLY - 9182777559
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777554
JANGAON - 9182777565

సుధీర్‌కుమార్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలి

చిల్పూరు: చిన్నపెండ్యాలలో ప్రచారం చేస్తున్న యాదగిరి, బీఆర్ఎస్ నాయకులు

చిల్పూరు: బీఆర్ఎస్ వరంగల్ ఎంపీ అభ్యర్థి మారెపల్లి సుధీర్‌కుమార్ విజయం ఖాయమని పార్టీ చిల్పూరు మండల ఇన్‌చార్జి జనగామ యాదగిరి అన్నారు. గురువారం ఆయన మండలంలోని గ్రామాల్లో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. 10 ఏండ్లలో కేసీఆర్ చేసిన అభివృద్ధిని దృష్టిలో ఉంచుకొని పార్లమెంట్ ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు, గుంటి భీములు, గౌడ సంఘం జిల్లా సభ్యుడు, బీఆర్ఎస్ చిల్పూరు మండల నాయకుడు తాళ్లపల్లి జగన్నాథం, మార్కెట్ మాజీ డైరెక్టర్ బుత్తల రాజన్‌బాబు, దేవస్థానం మాజీ డైరెక్టర్ గుంపుల రవీందర్‌రెడ్డి, పార్టీ ప్రధాన కార్యదర్శి, బుడిగ జంగాల మండల అధ్యక్షుడు మోటం రాములు, యూత్ మండల నాయకుడు తాళ్లపల్లి క్రాంతికుమార్, ఎస్సీసెల్ మండల నాయకుడు గడ్డమీది మహేందర్, బీసీ మండల నాయకుడు శాగ వెంకటేశ్వర్లు, శ్రీను, సుగ్రీవాచారి, రాజిరెడ్డి, రమేశ్ పాల్గొన్నారు.

పాలకుర్తి: ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

కాంగ్రెస్‌ను మళ్లీ నమ్మేస్థితిలో ప్రజలు లేరు

పాలకుర్తి : మోసపూరిత హామీలతో గద్దెనెక్కిన కాంగ్రెస్ పార్టీని మళ్లీ నమ్మే స్థితిలో తెలంగాణ ప్రజలు లేరని, ఎంపీ ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పడానికి సిద్ధంగా ఉన్నారని బీఆర్ఎస్ నాయకులు అన్నారు. మాజీ మంత్రి దయాకర్‌రావు ఆదేశాల మేరకు బీఆర్ఎస్ వరంగల్ ఎంపీ అభ్యర్థి సుధీర్‌కుమార్‌ను గెలిపించాలని కోరుతూ గురువారం మండల కేంద్రంతో పాటు గ్రామాల్లో విస్తృత ప్రచారం చేశారు. ప్రతి ఇంటికీ వెళ్లి కారు గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. ప్రజా సమస్యలను పట్టించుకోని కాంగ్రెస్‌కు బుద్ధి చెప్పేందుకు సుధీర్‌కుమార్‌ను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ నల్ల నాగిరెడ్డి, జడ్పీటీసీ పుస్కూరి శ్రీనివాస్‌రావు, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పస్నూరి నవీన్, మాజీ సర్పంచ్ యాకాంతరావు, నాయకులు కర్ణాకర్‌రెడ్డి, బండి కొండయ్య, కృష్ణ, నారాయణ, రాములు పాల్గొన్నారు.

గ్రామాల్లో విస్తృత ప్రచారం..

జఫర్‌గఢ్ : బీఆర్ఎస్ వరంగల్ ఎంపీ అభ్యర్థి మారెపల్లి సుధీర్‌కుమార్‌ను గెలిపించాలని కోరుతూ మండలంలోని గ్రామాల్లో పార్టీ శ్రేణులు చేస్తున్న ప్రచారాలకు ఆదరణ రోజు రోజుకూ పెరుగుతున్నది. బీఆర్ఎస్ గ్రామ శాఖల ఆధ్వర్యంలో జఫర్‌గఢ్, అలియాబాద్, కూనూరు, ఉప్పుగల్లు, కోనాయిచలం, ఓబులాపూర్‌లో గురువారం ఇంటింటా ప్రచారం నిర్వహించారు. నమూనా ఓటింగ్ మిషన్‌లతో పాటు బ్యాలెట్ పేపర్లతో ఓటు అభ్యర్థించారు. అలియాబాద్, కూనూరు, కోనాయిచలం గ్రామాల్లో ఉపాధి హామీ పనులు చేస్తున్న కూలీలను కారు గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా ప్రజలు స్వచ్ఛందంగా మద్దతు తెలుపుతూ కారు గుర్తుకు ఓటు వేస్తామని హామీ ఇస్తున్నారు. కార్యక్రమాల్లో మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ తాటికాయల వరుణ్‌కుమార్, దేవస్థాన మాజీ చైర్మన్ కొత్వాల కుమార్, సోషల్ మీడియా ఇన్‌చార్జి కాట కృష్ణ, గ్రామాల నాయకులు పాల్గొన్నారు.

జఫర్‌గఢ్: అలియాబాద్‌లో ఉపాధి కూలీలను ఓటు అభ్యర్థిస్తున